మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
గురువారం | 20 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 8

# పతి ధాన్యపు గింజను
# కొనుగోలు చేస్తాం



## రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం
## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
## ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట ఏప్రిల్19(మనం న్యూస్): రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జమ్మికుంట పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ ఏడాది వానాకాలం యాసంగి సీజన్లలో కనీస మద్దతు ధరకు రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. రైతులు ఇబ్బంది పడకుండా ఉండడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ముంగిట్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పండించిన చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి మోసపోకుండా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతుల ధాన్యం కొనుగోలుకు సంబంధించిన డబ్బులను సకాలంలో వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని మాచనపల్లి గ్రామంలో ఆరోగ్య కేంద్రా భవనం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపెల్లి రాజేశ్వరరావు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశినీ స్వప్న కోటీ ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ కే డి సి సి బి వైస్ చైర్మన్ పింగిలి రమేష్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనగంటి మల్లయ్య మున్సిపల్ కౌన్సిలర్లు పలు గ్రామాల సర్పంచులు ఎంపిటిసీలు సింగల్ విండో చైర్మన్లు పిఎసిఎస్ సీఈవో రవి సిబ్బంది టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 15రోజుల పాటు సమ్మర్ క్యాంప్ నిర్వహణ

## ప్రతి క్యాంపులో 200మంది విద్యార్థులకు అవకాశం
### అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ




పెద్దపల్లి,ఏప్రిల్19(మనంప్రతినిధి)జిల్లాలో విద్యార్థుల కోసం 15 రోజుల పాటు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో సమ్మర్ క్యాంపు నిర్వహణకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో టి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్ బాలికలు రామగుండం, గర్రెపల్లి విద్యాలయాలలో ఏప్రిల్ 22నుండి మే 6వరకు 15 రోజుల పాటు ఆహ్లాదకరంగా సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నామని, ఈక్యాంపులో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న కరీంనగర్ రీజన్‌కు చెందిన విద్యార్థులు ప్రతి క్యాంపులో 200మంది వరకు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో టీ.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ ఎం. మంజుల, గర్రెపల్లి పాఠశాల ప్రిన్సిపాల్ ఆరుణశ్రీ, పెద్దపల్లి ప్రిన్సిపాల్ సత్యప్రసాద్‌రాజు, ఆఫీస్ సిబ్బంది వేణుగోపాల్, రామకృష్ణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జిగా కౌషిక్ రెడ్డి

### - గులాబీ జెండా రెపరెపలకు పావులు కదుపుతున్న అధిష్టానం



జమ్మికుంట, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జిగా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌషిక్ రెడ్డిని నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. గత ఉప ఎన్నికలో ఈ నియోజకవర్గంలో ఎదురైన చేదు అనుభవం దృష్ట్యా రాబోయే ఎన్నికల్లో తప్పనిసరిగా విజయం సాధించాలన్న దిశగా పార్టీ అధిష్టానం పావులు కదుపుతోంది. గత ఎన్నికలో ఈ స్థానం నుంచి పోటీ చేసిన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు నామినేటెడ్ పోస్టునందించిన కెసిఆర్, పార్టీ కార్యక్రమాలతో పాటు విపక్షాల పట్ల దూకుడుగా వ్యవహరిస్తోన్న కౌషిక్ రెడ్డిని నియోజకవర్గ ఇంచార్జిగా నియమించారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ధీటుగా పార్టీ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు నిత్యం ప్రజల మధ్యే ఉంటోన్న ఆయన మరింత దూకుడు పెంచడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవల జమ్మికుంటలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజల్లో ఉంటే ఈ నియోజకవర్గంలో గులాబీ రెపరెపలాడటం ఖాయమని, ఇక నుండి ప్రజలతో మమేకం కావాలని కౌశిక్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. పరోక్షంగా జరగబోయే ఎన్నికల్లో హుజూరాబాద్ సెగ్మెంట్ నుంచి కౌశిక్ రెడ్డి తమ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తారని సంకేతాలిచ్చారు. ఇప్పటికే ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా అవకాశం కల్పించిన అధిష్టానం, తాజాగా నియోజకవర్గ పార్టీ పగ్గాలు అందించి మరింత ప్రాధాన్యతనిచ్చింది. మరో వైపు నియోజకవర్గంలో అసమ్మతికి తావివ్వకుండా ఉండేందుకు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను టూరిజం చైర్మన్ గా నామినేట్ పదవిలో నియమించి సంతృప్తి పరిచారు.

# జర్నలిస్టులకు తక్షణమే ఇండ్ల స్థలాలు కేటాయించాలి

-టిడబ్ల్యుజేఎఫ్ డిమాండ్

-ఇండ్ల స్థలాలపై సంతకాల సేకరణ

-సంతకాల సేకరణకు మద్దతు తెలిపిన జర్నలిస్టులు

6 లో



## గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె సన్నాహక సమావేశాలు



సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః గ్రామపంచాయితీ కార్మికుల డిమాండ్ల సాధన కోసం జూన్ 1వ తేదీన నిర్వహించనున్న సమ్మె సన్నాహక సదస్సులను ఈ నెల 23వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు గ్రామపంచాయితీ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్లు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ జూన్ 1 తారికు నుండి సమ్మెకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల్లో సమ్మె సన్నాహక సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర కమిటి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 23న ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లో సమ్మె సన్నాహక సదస్సులు నిర్వహించనున్నట్లు వారు ప్రకటించారు. మండలాల్లోని గ్రామపంచాయితీ కార్మికులందరూ సమ్మె సన్నాహక సమావేశాలకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలొ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొడం రమణ, మండల అధ్యక్ష కార్యదర్శులు వర్కొలు మల్లయ్య, శీలం బాబు , దుంద్రపెల్లి రవిందర్, సందెలా మహెష్, లొకిని శ్రీను, బుర్ర శ్రీనివాస్ ,క్రిష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫ్‌నగర్‌లో రంజాన్ దుస్తుల పంపిణీ



కొత్తపల్లి ఏప్రిల్ 19( మనం న్యూస్).కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ కానుకను జడ్పీ కో ఆప్షన్ మెంబర్ సాబీర్ పాషా ఆధ్వర్యంలో కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ , ఏ ఏం సి చైర్మన్ రెడ్డవేణి మధు, సర్పంచ్ కడారి శాంత శ్రీనివాస్, ఎంపిటిసి దావా కమల మనోహర్ లు ముస్లిం సోదరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాల వారిని సమానంగా గౌరవిస్తుందని ముస్లిం సోదరులు ఈ రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని అందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌల సాబ్ రజాక్ వహాబ్, ఎజాస్ కాజా తదితరులు పాల్గొన్నారు.

## జివిఆర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు



మానకొండూరు, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణరావును బుధవారం కలిసిన గౌడ సంక్షేమ సంఘం నాయకులు జివి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుడా నివాసానికి వెళ్లిన మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి గోపగోని నవీన్ గౌడ్, మండల అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్‌లు జివి దంపతులకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూరు, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రయోజనం పొందాలని మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ సూచించారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి గిట్టుబాటు ధరలను పొందాలన్నారు. రైతు సంక్షేమం కోసం కెసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, సొసైటీ చైర్మన్ నల్ల గోవిందారెడ్డి, ఉపాధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్, సీఈఓ లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు కుర్ర వెంకటస్వామి, ముల్కల సుధారాణి, కొమ్ముల కరుణాకర్ రెడ్డి, రొడ్డ మహేందర్, మాడ తిరుపతిరెడ్డి, వాలా అంజుత్ రావు, సుధగోని తిరుపతి



గౌడ్, మీస సత్యనారాయణ, ఎడ్ల అనంతరెడ్డి, ముంజంపల్లి గ్రామ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ పిట్టల కుమార్, మానకొండూర్ గ్రామ సర్పంచ్ రొడ్డ పృధ్విరాజ్, ఉప సర్పంచ్ నెల్లిమురళి, సీనియర్ నాయకులు కొత్తూరు జగన్ గౌడ్, నెల్లి శంకర్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, దండేబోయిన శేఖర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రాజాపూర్ అంగన్వాడీ కేంద్రంలో 'ప్రీ స్కూల్ ఆన్యువల్ డే'




శంకరపట్నం, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు సెక్టార్ పరిధిలోని రాజాపూర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ప్రీ స్కూల్ ఆన్యువల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ పిన్ రెడ్డి వసంత మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలు ఎదుగుదలకు ఉపయోగపడే విధంగా ప్రీ స్కూల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల శారీరక, మానసిక, సాంఘీక, భాషా అభివృద్ధి వంటివి పెరుగుతాయన్నారు. ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ ఎం.కవిత మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకోసారి అభివృద్ధి పరిశీలన పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ అంగన్వాడీ టీచర్ పిన్ రెడ్డి జీవసాధన, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా రాకేష్, తిరుపతి





మానకొండూరు, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం కమిటీ విస్తరణలో భాగంగా వివిధ మండలాల నియామకాలను బుధవారం చేపట్టారు. ఇందులో భాగంగా సర్వాయి పాపన్నమోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మానకొండూర్ మండల యూత్ అధ్యక్షునిగా వెల్ది గ్రామానికి చెందిన మడ్డి రాకేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కెల్లేడు గ్రామానికి చెందిన రావుల తిరుపతిగౌడ్ లను నియమించారు. ఈ సందర్బంగా కత్తి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల సాధనే పరమావధిగా ఏర్పడి అలుపెరుగని పోరాటం చేస్తోన్న సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం సభ్యులుగా అందరం గర్వపడాలన్నారు. ప్రతి సభ్యుడు జాతి సమస్యల సాధనలో ముందుండాలని, సర్వాయి పాపన్న ఆశయ సాధనలో భాగస్వాములుగా సాగాలని సంఘం నియమ నిబంధనలు పాటిస్తూ సంఘం పురోభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.ఇ

## పిల్లల మరణాల నివారణపై శిక్షణ

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి ఆధ్వర్యంలో స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయంలో బుధవారం కరీంనగర్ డివిజన్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు పిల్లల మరణాల నివారణ కోసం సమీక్షా సమావేశం నిర్వహించి, శిక్షణ అందించారు. ఈ సందర్భంగా పిల్లల్లో మరణాల నివేదికలను అందించడంతో పాటు మరణాలకు గల కారణాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాజిదా అతహరి, జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ జువేరియా, జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, డిటిసిఓ పాల్గొన్నారు.



# కోనరావుపేటలో ఘనంగా బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

కోనరావుపేట, ఏప్రిల్ 19 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో బుధవారం భారత రాష్ట్ర సమితి ఆత్మీయ సమ్మేళన సభను మండల అధ్యక్షు డు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వేములవాడ శాసనస భ్యులు చెన్నమనేని రమేష్ బాబు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఆత్మీయ సందేశాన్ని ఎంపిపి ఏదురుగట్ల చంద్రయ్యగౌడ్ సభలో చదివి



వినిపించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ21 సంవత్సరాల రాజకీయ ప్రయాణంలో 60 లక్షల సభ్యత్వంతో ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు. మండలంలోని వట్టిమల్ల, నిమ్మపల్లి, మరిమడ్ల, శివంగలపల్లి గ్రామాలలో ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరించి పట్టాలు అందజేస్తామని తెలిపారు. మూడు టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్న మల్కపేట రిజర్వాయర్ తో 24వేల500 ఎకరాల ఆయకట్టుకు నీరు అంది, మెట్ట ప్రాంతమంతా కూడా సస్యశ్యామలం అవుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణానికి త్వరలోనే భూమి పూజ చేపడతామని, ప్రతి గ్రామంలో దళిత బంధు యూనిట్లను పంపిణీ చేస్తామని, రెండో విడత గొర్రెల పంపిణీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు, అందిస్తామని రమేష్ బాబు హామీనిచ్చారు. బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి కోనరావుపేట మండలం వెన్ను దన్నుగా నిలిచిందన్నారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా బండి సంజయ్ ఎన్నికైనప్పటి నుండి జిల్లా అభివృద్ధికి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా కేంద్రం నుండి తీసుకు రాలేదన్నారు. రెచ్చగొట్టే ఉపన్యాసాలతో బీజేపీ ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందని మండిపడ్డారు. పుల్వామా ఘటన ప్రధాని వైఫల్యమేనని అక్కడి గవర్నర్ స్వయంగా తెలిపారన్నారు. రక్తపాత తెలంగాణను అభివృద్ధి తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కేంద్ర మంత్రులు తెలంగాణకు వస్తున్న నేపథ్యంలో అభివృద్ధిపై వారితో చర్చించాలని బిఆర్ఎస్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పవర్‌లూం చైర్మన్ గూడూరు ప్రవీణ్,




బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అరుణ రాఘవరెడ్డి, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత శ్రీనివాస్, సెస్ చైర్మన్ రామారావు, వైస్ చైర్మన్ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్లు నర్సయ్య, రామ్మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గోపు పర్శరాములు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 21న సుందరగిరి వెంకన్న హుండీ లెక్కింపు



చిగురుమామిడి, ఏప్రిల్ 19( మనంన్యూస్ )కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆల యంలో ఈ నెల 21 న హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహనాధికారి కొండపర్తి రాజకుమార్ బుధవారంఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించే ఈ హుండీ లెక్కింపు లో భక్త మండలి సభ్యులు, స్వామి వారి భక్తులు పాల్గొననున్నట్లు మేనేజర్ రాజ్ కుమార్ పేర్కొన్నారు .అలాగే బ్రహ్మోత్సవాల సందర్భంగా, శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పరిణయ ఆహ్వాన పత్రిక వేద బ్రాహ్మణులచే నిర్ణయించబడుతుందని అన్నారు. బ్రహ్మోత్సవాలు జాతరలో భాగంగా నెల రోజుల వ్యవధిగల టెంకాయల వేలాన్ని నిర్వహిస్తున్నట్లు రాజ్ కుమార్ తెలిపారు . ఈ వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా డిపాజిట్ చెల్లించి తమ పేర్లను కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## సమ్మె నోటీసు అందించిన విఏవోలు




ఇల్లంతకుంట, ఏప్రిల్ 19 (మనం న్యూస్): సమస్యల పరిష్కారం కోసం నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మె నోటీసును సంఘం మండల అధ్యక్షురాలు అనురాధ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణరెడ్డితో పాటు తహసీల్దార్, ఎంపీడీవో, ఏపిఎంలకు బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అన్నపూర్ణ, పద్మ, భాలలక్ష్మి, రేణుక, అన్ని గ్రామాల వి ఓఏలు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల కోసం సిపిఎం ధర్నా




కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 19 (మనం న్యూస్): జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 353 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉండగా కేవలం రెండు మాత్రమే ప్రారంభించి, ప్రచార ఆర్భాటం చేసి చేతులు దులుపుకున్నారే తప్ప ఒక గింజ ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 రోజుల క్రితం నుండే వరి కోతలు మొదలయ్యాయని, వడ్లను ఎక్కడ నిల్వ చేసుకోవాలో రైతులు అయోమయంలో ఉన్నారని దీన్ని ఆసరాగా చేసుకొని మిల్లర్లు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలని అన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్ జిల్లా వాసిగా ఉండి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎండ తీవ్రత అధికంగా ఉంది కాబట్టి కొనుగోలు సెంటర్ల వద్ద టెంట్, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, గత సీజన్లో రైతులు పడ్డ ఇబ్బందులను గుర్తించి మళ్లీ పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, తగినన్ని గన్ని సంచులు, సుతిల్ అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున టార్పాలిన్ కవర్లు రైతులకు అందుబాటులో ఉంచాలని, రైతుల అకౌంట్లోనే నేరుగా డబ్బులు పడేవిధంగా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగానే హమాలి ఖర్చులు ప్రభుత్వం భరించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ల వెంకటరెడ్డి, గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేష్, నరేష్ పటేల్, ఎం.పూజ, నాయకులు జి.తిరుపతి, కోనేటి నాగమణి, గజ్జల శ్రీకాంత్, కొంపెల్లి సాగర్, అరవింద్, రోహిత్, వినోద్ సాయి, శివ సురేష్, మనోజ్, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

కరీంనగర్, ఏప్రిల్ 19 (మనం న్యూస్): డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఏప్రిల్ 13 నుండి మే 5 వరకు నిర్వహిస్తోన్న సేవా కార్యక్రమాల్లో భాగంగా రేకుర్తి 18వ డివిజన్‌లోని శివ సాయి వృద్ధాశ్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని నియంత్రిత బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, దళితులను దగా చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి, దళితులు తగిన గుణపాఠం చెప్తార న్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ జోన్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎం.లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి గోదరి నరేష్, కొత్తపల్లి పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిట్కూరి శ్రీనివాస్, 18వ డివిజన్ 39వ బూత్ అధ్యక్షుడు పెంగిలి ప్రతాపరెడ్డి, బిజెపి నాయకులు పెంటి రాజమౌళి, కిసాన్ మోర్చా పశ్చిమ జోన్ కార్యదర్శి గొల్ల బాలక్రిష్ణ, తాటికొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కల్పన



జమ్మికుంట, ఏప్రిల్ 19 (మనం న్యూస్): జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బెజ్జం కల్పన తిరుపతి రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సనజవేరియా మాట్లాడుతూ బుధవారం నుండి మే నెల 5వ తేదీ వరకు కంటి వెలుగు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పోల్సాని రాజేశ్వరరావు, క్యాంపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, ఉపసర్పంచ్ వేల్పుల శ్రీకాంత్, సూపర్వైజర్ స్వరూప, అప్తోమెట్రిస్ట్ అమరేందర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ పవన్, ఆరోగ్య శాఖ సిబ్బంది సావిత్రి, రజిత, నరేందర్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి



ఇల్లందకుంట, ఏప్రిల్ 19 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మల్యాల, సీతంపేట, ఇల్లందకుంట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వరిని కొనుగోలు చేయవలసింది పోయి రైతుల పట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. ఐదు వేల రూపాయల నష్టం ఏర్పడినప్పటికీ, రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్న కెసిఆర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అన్నదాతల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంటును అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణయేనని, రైతుకు పెట్టుబడి సహాయంగా ఎకరానికి పదివేల రూపాయలు అందజేస్తు, ప్రమాదవశాత్తు రైతు చనిపోతే రైతు బీమా 5 లక్షల రూపాయలు అందజేస్తున్న కెసిఆర్ దేశంలో అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నారని పాడి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మోటపోతుల ఐలయ్య, తహసిల్దార్ మాధవి, వ్యవసాయ అధికారి రజిత, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాట్మింటన్ పోటీలో ప్రతిభ కనబరిచిన కోరా విద్యార్థిని



కరీంనగర్, ఏప్రిల్ 19( మనంన్యూస్): నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మింటన్ పోటీలో కోరా జాన్సన్ పాఠశాల బంధన్ అనే విద్యార్థిని పాఠశాల యాజమాన్యం అభినందించారు. నగరంలోని కోరా ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న బంధన్ అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఎంపిక అయి సెమీస్ వరకు ఆడింది. బంధన్ ను పాఠశాల యాజమాన్యం చైర్మన్ మహిపాల్ రెడ్డి, వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ వంగల సంతోష్ రెడ్డి పుష్పగుచ్ఛం, మెమెంటో ఇచ్చి అభినందించారు. తగిన శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు దుర్గరాజు పి.ఈ.టి ని అభినందించారు.

# అన్నదాతలకు కొండంత అండ సిఎం కేసీఆర్

### రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ఏప్రిల్ 19 (మనం న్యూస్):- సమైఖ్య పాలనలో దండగన్న వ్యవసాయాన్ని తెలంగాణ రాష్ట్రంఏర్పడిన తర్వాత సిఎం కేసీఆర్ పండగగా మార్చిఅన్నదాతలకు కొండంత అండగా నిలుస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం పాలకుర్తి మండలంలోని పుట్నూరు, జయ్యారం, గుడిపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే రైతుల సంక్షేమం కోసం ప్రతినిత్యం కెసిఆర్ కృషి చేస్తున్నరన్నారు.రైతులకు ఉచితంగా కరెంటు పెట్టబడి సహాయం సకాలంలో ఎరువుల పంపిణీ అందిస్తుంది సిఎం కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ నేతృత్వంలో రైతే రాజుగా వర్ధిల్లుతుండటం ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. రైతు దుక్కి దున్నినప్పటినుండి, పంట వేయడానికి రైతుబంధు పథకం ద్వారా యేటా ఎకరానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కరెంటు కోతలు లేకుండా ఉచితంగా 24 గంటల విద్యుత్తు సౌకర్యం, పంట చేతికి వచ్చిన తర్వాత ప్రతి గింజను ప్రభుత్వమే కొనడంతో రైతులందరూ సంతోషంగా ఉన్నారన్నారు. దళారుల చేతిలో రైతులు మోసపోకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన చరిత్ర ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. గతంలో దండుగన్న వ్యవసాయాన్ని కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటుతో పండుగలా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని తెలిపారు. ఈ ప్రాజెక్టుతో తెలంగాణ ప్రాంతంలోని చెరువులు, కుంటలు నీటితో నిండి, మత్తల్లు దునికి, పంట పొలాలన్ని సస్యశ్యామలంగా మారాయన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో గొప్ప సంక్షేమ పాలనను ప్రజలకు అందిస్తున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రైతుల క్షేత్రస్థాయి సమస్యలను సైతం పరిష్కరిస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు సమన్వయంతో ఉంటూ రైతుల ఇతర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం



అయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. రైతులను ఇబ్బంది పెడితే ఎవరైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. పంట కోసిన తర్వాత వరిగడ్డిని, వరి కొయ్యలను తగలబెడితే, భూమిలోని సారవంతం పోతుందని,ఒకసారి తడి పెట్టిన దున్నితే నేల సారవంతం అయ్యి, అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని సూచించారు. అన్నదాత బాగు కోసం గొప్ప పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వానికి యావత్ తెలంగాణ అండగా నిలుస్తుందన్నారు. రాబోయే కాలంలో కెసిఆర్ కు మద్దతు తెలిపి, భారీ మెజార్టీతో గెలిపించి, మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటయ్యేలా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఫ్యాక్స్ చైర్మన్ మామిడాల ప్రభాకర్, సర్పంచులు చింతకింది నర్సమ్మ, కొప్పు పుష్పలత రాజేశం, రావుల శారద, పున్నం సాగర్, గోంద్ర చందర్, ఉప సర్పంచ్ లు విష్ణు గౌడ్, మల్లేశం, ప్రసాద్ గౌడ్, నాయకులు అల్లం రాజయ్య, చింతకింది సత్యనారాయణ, కాసర్ల కిరణ్, కాసర్ల ఆశాలు, మదన్మోహన్ రావు దొమ్మేటి వాసు పాటు మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపల్లిలో ఇఫ్తార్ విందు

కొత్తపల్లి, ఏప్రిల్ 19 (మనం న్యూస్): ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ ఉపవాసాలను పురస్కరించుకొని కొత్తపల్లి పట్టణంలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జమీలోద్దీన్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, డిసిఎంస్ వైస్ చైర్మన్ పక్రొద్దీన్, రాష్ట్ర హజ్ కమిటీ ఇర్ఫాన్ ఉల్ హోక్, మున్సిపల్ కౌన్సిలర్లు గండు రాంబాబు, ఎస్కె.బాబా, చింతల సత్యనారాయణరెడ్డి, జెరిపోతుల శ్రీకాంత్, కో-ఆప్షన్ సభ్యులు మున్వార్ ఖాన్, చిట్టిపల్లి ప్రభాకర్, కట్ల సుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంటి రాజమల్లు, సీసీ స్టోర్ డైరెక్టర్‌లు, ముస్లిం పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి ప్రతిమ

### అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రారంభించిన న్యాయమూర్తి

ఇల్లందకుంట, ఏప్రిల్ 19 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లాలోని అపరభద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల సుధాకర్, ఆలయ అర్చకులు వంశీధరాచార్యులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు స్వామి వారి చిత్రపటాన్ని ఇచ్చి శాలువాతో






సత్కరించారు. అనంతరం ఇల్లందకుంట రైతు వేదికలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ బి.సుజయ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రతిమ మాట్లాడుతూ రైతుల భూ, వ్యవసాయ సంబంధిత అవరోధాలను ఎదుర్కొనడానికి ఉచిత న్యాయ సలహాల కోసం అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ఉపయోగపడుతుందని చెప్పారు. రైతులు సమస్యల పరిష్కారం



కోసం కోర్టుల చుట్టూ తిరిగి సమయం వృధా చేసుకోకుండా ఈ సెంటర్ ద్వారా వారి ఫిర్యాదులను న్యాయస్థానాలకు తెలియజేయడంతోపాటు ఉచితంగా న్యాయ సలహాలు పొందాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా, వివిధ రకాల పంటలను సాగు చేసి ప్రయోజనాన్ని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాసిరెడ్డి శ్రీధర్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.భగవాన్ రెడ్డి, ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు జి.సునీత, వ్యవసాయ అధికారి జి.రజిత, విస్తీర్ణ అధికారులు నీల తిరుపతి, మౌనిక, సంపత్, రాకేష్, మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, రైతుబంధు కో-ఆర్డినేటర్లు, రైతులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కేంద్రం ప్రారంభం



కరీంనగర్ ,ఏప్రిల్19 (మనంన్యూస్): నగరంలోని 24వ డివిజన్ లో కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్ కార్పొరేటర్ కుర్ర తిరుపతి లు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్, కార్పొరేటర్ తిరుపతి స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఎంతో ఆదరణ పొందిందని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలనికోరారు. డివిజన్ లో కొంత మంది కూలి ,చేసుకుని జీవనం గడిపే నిరుపేద ప్రజలు ఉంటారని , కంటి వైద్యం చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని వారందరికీ ఇదొక మంచి అవకాశం అని అన్నారు.

## లబ్ధిదారులకు దళిత బంధు కార్డులు పంపిణీ



జమ్మికుంట ఏప్రిల్19(మనం న్యూస్ ): జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని 21వ వార్డులో దళిత బంధు లబ్ధిదారులకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు బుధవారం తన నివాసంలో దళిత బంధు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ దళితులను ధనవంతులను చేయడమే లక్ష్యంగా దళిత బంధు పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేశారని ఆయన అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందజేసిన సీఎం కేసీఆర్ కు దళితులు ఎల్లప్పుడూ అండగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దళిత బంధు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి నిరుపేదలకు భరోసా

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



రామగిరి,ఏప్రిల్ 19 మనం న్యూస్ ః రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన డేగ ఓదక్క భర్త రాములు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫారసు చేసుకోగా ఓదక్కకు 22000 వేల రూపాయలు మంజూరు కాగా ఇట్టి సిఎంఆర్ఎఫ్ చెక్కును జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో లబ్దిదారులకు అందజేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బడికెల విజయ-శ్రీనివాస్,ఎంపిటిసి మేడగోని ఉమ-రాజయ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జీ బర్ల కుమార్,గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మల అశోక్,గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు పెద్దపల్లి సంతోష్,నాయకులు వెల్పుల కుమార్,గెల్లు భార్గవ్,రామిండ్ల సునీల్,గొర్రె నాగరాజు,పోరెడ్డి,రమణరెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ల రైటర్ల పాత్ర కీలకమైనది

### కరీంనగర్ అడిషనల్ డిసిపిజి.చంద్రమోహన్

కరీంనగర్,ఏప్రిల్19( మనంన్యూస్): పోలీస్ స్టేషన్లకు చెందిన రికార్డుల నిర్వహణ, వివిధ రకాల కేసుల వివరాల నమోదులో రైటర్స్ పాత్ర కీలకమైందని కరీంనగర్ అడిషనల్ డిసిపి పరిపాలన జి.చంద్రమోహన్ అన్నారు. పోలీస్ స్టేషన్లకు చెందిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.బుధవారం కమిషనరేట్ కేంద్రంలో వివిధ పోలీస్ స్టేషన్లు, సర్కిల్, ఏసిపి కార్యాలయాలకు చెందిన రైటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి చంద్రమోహన్ మాట్లాడుతూ కేసుల వివరాల నమోదులో ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా పోలీస్ స్టేషన్ల రైటర్లు వివరాలను నమోదు చేయాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శ్రద్ధాసక్తులతో అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పెండింగ్ కేసులు పరిమిత సంఖ్య కన్నా తక్కువ ఉండేలా దర్యాప్తు చేసే అధికారులకు సహాయకులుగా వ్యవహరించాలని చెప్పారు. కేసుల వివరాలను పకడ్బందీగా నమోదు చేసినట్లయితే ఎలాంటి సందేహాలకు తావుండదని తెలిపారు. గుర్తింపు లభించేలా విధినిర్వహణ కొనసాగించాలని చెప్పారు. కేసుల వివరాల నమోదులో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారానే ప్రజలకు మెరుగైన సేవలందించవచ్చని తెలిపారు. పోలీస్ స్టేషన్లలో క్రమపద్ధతిలో రికార్డుల నిర్వహణను కొనసాగించాలని, ఎలాంటి




అలసత్వం ప్రదర్శించకుండా ఎప్పటికప్పుడు కేసుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. వివిధ రకాల పని విభాగాల ఏర్పాటుతో పోలీస్ స్టేషన్ల పనితీరు సులభతరంగా మారిందనితెలిపారు.ప్రజలకు సేవచేసేందుకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్,వివిధ పోలీస్ స్టేషన్లు, సర్కిల్, ఏసిపి కార్యాలయాలకు చెందిన రైటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డి నియామకంపట్ల హర్షం



వీణవంక-ఏప్రిల్ 19(మనం న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిగా కౌశిక్‌రెడ్డినినియమించడం పట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొంతుపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ చదువు జితేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కెసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత హుజురాబాద్ నియోజకవర్గంతో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. యువ నాయకుడు అయిన కౌశిక్‌రెడ్డిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీగా నియమించడంతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఎంతో కృషి చేస్తున్నాడని తద్వారా యువతకు పార్టీలో మంచి అవకాశాలు వస్తాయని జితేందర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కౌశిక్‌రెడ్డి లాంటి యువ నాయకులను ప్రోత్సహిస్తున్న సీఎం కెసీఆర్, మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు,గంగుల కమలాకర్ ,జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



ముత్తారం,ఏప్రిల్ 19 మనం న్యూస్ ః ముత్తారం మండలం లోని హరిపురం గ్రామానికి చెందిన పలువురు బాధితులు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు బుధవారం ఎన్ఎస్‌యుఐ నాయకులు చెనవేన సాయికుమార్ బాధితులకు చెక్కులు అందజేశారు. చెనవేన కుమార్ 12000,ఎగుర్ల కుమార్ 14000 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ ఉపాధ్యక్షుడు అనుముల రాజేందర్,పిల్లి కార్తీక్,ఎండి మహమ్మద్ ఇజాజ్ కార్తీక్ మరియు తదితరులున్నారు.

## దళితవాడలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి



వీణవంక-ఏప్రిల్19(మనంన్యూస్): దళితవాడల్లో కరెంట్ బిల్లులు కట్టాలని బిఆర్ఎస్ ప్రభుత్వం వేదించడాన్ని కాంగ్రెస్ పార్టీ మండలకార్యనిర్వాహక అధ్యక్షులు ఎండి.సాహె బ్‌హుస్సేన్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దళితులకు ఉచిత కరెంట్ఇచ్చిందని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో దళితులకు ఉచిత విద్యుత్ సాధ్యమై ప్రస్తుత ధనిక రాష్ట్రంలో దళితులకు ఉచిత విద్యుత్ ఎందుకు సాధ్యం కాదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ రాకముందు మన రాష్ట్రంమనకు ఏర్పడితే మన పాలన మనం చేసుకుంటామనేది దళితులపై దౌర్జన్యంచేయడమేనా ఎద్దేవా చేశారు. దళితవాడల్లో కరెంట్‌మీటర్లు లేనప్పుడు వారి మీద విజిలెన్స్ కేసులు ఏ విధంగా పెడుతారని,తక్షణమే ముఖ్యమంత్రి కెసీఆర్ ఇచ్చిన రహస్య ఆదేశాలు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో దళితులపై ఎలాంటి కేసులు పెట్టిన సీఎం నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని, గతంలో ఏవిధంగా ఉందో ఇప్పుడు కూడా అదేవిధంగా కొనసాగించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తన ఏకపక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకొని దళితవాడలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పత్రికా మిత్రులకు అండగా ఉంటాం అధైర్య పడవద్దు

### బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి



రామగిరి,ఏప్రిల్ 19 మనం న్యూస్ ః బుధవారం నాగపల్లి ఎక్స్‌రోడ్‌లో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న వార్త రిపోర్టర్ పొన్నం శ్రీకాంత్ వారి కుటుంబాన్ని పరామర్శించిన బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో సునీల్‌రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో కొందరు భయంబ్రాంతులకు గురిచేస్తున్నారని అలా చేసేవారికి కాలమే సమాధానం చేప్తుందని అన్నారు. సమాజానికి సేవ చేసే వారని ప్రభుత్వానికి ప్రజలకు మధ్యలో వారిధిగా ఉంటూ అనేకమైన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో వారు ముందుంటారని అలాంటివారు ప్రాణాలను లెక్కచేయకుండా ముందుకు వెళుతూ ఉంటారని అలాంటివారిని బాధపెట్టడం సరైనది కాదని అన్నారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని మీకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్,బిజేపి ఐటీ సెల్ మంథని నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ తొట్ల రాజు,మండల యువ నాయకులు రేణుకుంట్ల విజయ్,కుమ్మరి నరేష్,కన్నూరి మోహన్,ఇల్లందుల సది బన్నీ,గణేష్,అజార్ తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టులకు తక్షణమే ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**-టిడబ్ల్యుజేఎఫ్ డిమాండ్**

**-ఇండ్ల స్థలాలపై సంతకాల సేకరణ**

**-సంతకాల సేకరణకు మద్దతు తెలిపిన జర్నలిస్టులు**



పెద్దపల్లి ,ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి): అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద టిడబ్ల్యుజేఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా అర్హులైన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చే శారు. ఈసందర్భంగా టిడబ్ల్యుజేఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి పైడాకుల భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు ఇండ్లు లేక అద్దె భవనాలలో ఉంటూ దుర్భిరమైన జీవితం గడుపుతూ కాలం వెళ్లదీస్తున్నారని, అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల రక్షణకై ప్రత్యేక చట్టం తీసుకరావాలన్నారు. ఈకార్యక్రమానికి పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడాల్సిన సమయం అసన్నమైందని, జర్నలిస్టులందరూ కలిసికట్టుగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సంతకాల సేకరణకు మద్దతు తెలిపిన ప్రెస్‌క్లబ్ నాయకులకు, సభ్యులకు, జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన జర్నలిస్టులకు, వివిధ పార్టీల నాయకులకు, స్వచ్ఛంధ సంఘాల నాయకులకు, మేధావులకు, ప్రజాసంఘాల నాయకులకు జిల్లా కమిటి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జెఎన్టియూ జేఏసీ స్టేట్ కన్వీనర్, సామాజిక కార్యకర్త ఆకుల స్వామి వివేక్ పటేల్, టిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పని సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి షాబీర్‌పాషా, కార్యవర్గ సభ్యులు నూక రామదాసు, శ్రీధర్, గోపికృష్ణ, వెంకటేష్, మహేందర్,ఎం దేవేందర్‌ల తో పాటు భారి ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమంలో

# ప్రజాప్రతినిధులు ముందుండాలి

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



పెద్దపల్లి ,ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి): అభివృద్ధి సంక్షేమంలో ప్రజాప్రతినిధులు ముందుండి గ్రామాలను సందరంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ బండారి స్రవంతి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కోట్లాడి సాధించుకున్న తెలంగాణలో కోట్లాది రూపాయలతో గ్రామాలలో మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని అన్నారు. గ్రామాలు పట్టుకొమ్మలాంటివని అలాంటి గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు కేటాయించి గ్రామంలో అన్ని మౌళిక వసతులు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, మురుగు కాలువల నిర్మాణంతో పాటు మంచినీటి వసతి కుల సంఘాల భవనాలు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, సీఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిలో లబ్దిదారులు ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండాఅనేక కొత్త పథకాలను ప్రజలకు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ప్రతి గ్రామానికి తారురోడ్డు సౌకర్యాన్ని కల్పించి ప్రయాణాన్ని మండల కేంద్రం వరకు అలాగే జిల్లా రాష్ట్రస్థాయి వరకు మార్గాను సుందరీకరంగా తీర్చిదిద్దారన్నారు. గతంలో గ్రామాలలో ఏచిన్న పనిచేయని నాయకులు నేడు తాము చేస్తున్న పనులను ఎత్తిచూపుతున్నారన్నారు.మండల సమావేశంలో పలువురు సర్పంచులు వివిధశాఖల అధికారులను నిలదీశారు. రైతులు పండించిన పంటలో కోతలు విధిస్తున్నారని అవిలేకుండా చూడాలని సభ దృష్టికి తీసుకవచ్చారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత సమావేశంలో గ్రామాలలోఉన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చిన సర్పంచి, ఎంపీటీసీల సమస్యలను సంబంధిత అధకారులకు వివరించామని వాటిని పరిష్కరించేలా జిల్లా కలెక్టర్ వివరించామని త్వరలోనేవాటిని పూర్తి చేసే విధంగా చూస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ బండారి రాంమూర్తి, పిఏసీఎస్ చైర్మన్లు దాసరి చంద్రారెడ్డి, మాదిరెడ్డి నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ రాజయ్య, మండల కో ఆప్షన్ హాబబ్, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ ఆర్చక పురోహిత సంఘం ఎన్నికలు



పెద్దపల్లి(ప్రతినిధి),ఏప్రిల్ 19 మనం న్యూస్ : పెద్దపల్లిలోని యూనిట్ స్కూల్ ఆవరణలో సర్వసభ్య సమావేశంలో విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నికలు బుధవారం నిర్వహించారు. నూతన అధ్యక్షులు కందుకూరి ఈశ్వరాచార్యులు,ప్రధాన కార్యదర్శి కోటగిరి మాధవాచార్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి సమావేశానికి హాజరైనా సభ్యులు చిలుమోజు వీర నారాయణ చార్యులు,బ్రాహ్మణపల్లి సత్యనారాయణ చార్యులు,సంగోజు భాస్కరాచార్యులు కొట్టేముకుల రామచంద్రచార్యులు,నాగు మల్యాల వీరాచార్యులు లాంగన్నపేట రాజేంద్రచార్యులు,సంగోజు రామకృష్ణ చార్యులు,ఎర్రోజు రాజమౌళి ఆచార్యులు,కోటగిరి పాండు రంగాచార్యులు చిత్తోజు రమణాచార్యులు,నాగవె ల్లి సందీప్ ఆచార్యులు,నాంపల్లి శ్రీధరచార్యులు,అనసూరి సుధాకర చార్యులు,అనిల్, నిఖిల్,వంశీ, రమేష్,శంకరాచార్యులు ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

## వ్యాపార సముదాయాల్లో అగ్నిప్రమాదాలపై జాగ్రత్తలు

## -పెద్దపల్లి అగ్నిమాపక అధికారి డి. శ్రీనివాస్

పెద్దపల్లి ,ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యాపార సముదాయాలలో అగ్నిప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలని పెద్దపల్లి స్టేషన్





అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా బుధవారం 6వ రోజు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అగ్ని ప్రమాదాల సమయంలో నియంత్రణకు చేయాల్సిన కార్యాచరణపై జిల్లాలోని వ్యాపార సముదాయాలలో అవగాహన నిర్వహించామని అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని జెండా కూడలి, కోఠి, పెద్ద మసీదు కూడలిలలో ఉన్న వ్యాపార సముదాయాలు,



దుకాణాలలో పనిచేసే సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ అగ్ని ప్రమాదం సంభవించిన ప్పుడు నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తూ చైతన్య పరచడం జరిగిందని తెలిపారు. వ్యాపార సముదాయాల యజమానులకు, దుకాణదారులకు, పనిచేసే సిబ్బందికి గ్యాస్ ద్వారా సంభవించే అగ్నిప్రమాదాలు, నివారణ చర్యలు అరికట్టే విధానాలపై అగ్నిమాపక సిబ్బంది ఆచారణాత్మకంగా వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోస్టర్లు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అదనపు ప్రధాన అగ్నిమాపకుడు ఎండి సిరాజుద్దీన్, వాహన చోదకుడు జి శ్రీనివాస్, అగ్నిమాకులు కే.శ్రీనివాస్,బి.శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అడివిశ్రీరాంపూర్ గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ముత్తారం,ఏప్రిల్ 19 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో మంగళవారం దుబాసి రమేష్ తండ్రి దుబాసి రాజమల్లు మరణించగా బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు మద్దెల రాజయ్య, లక్కం ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గిట్ల ముకుందరెడ్డి 9వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 19 మనం న్యూస్ : ఘనంగా మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గిట్ల ముకుందరెడ్డి తొమ్మిదవ వర్ధంతి వేడుకలను కాల్వశ్రీరాం పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి మునీర్,మియాపురం సతీష్,గీసరాజు ,పులి ఇంద్రకరణ్‌రెడ్డి ,ఆషాడపు సురేష్,ఉప్పుల శ్రావణ్‌కుమార్,కొండిల్ల ప్రశాంత్,శ్రీపతి మల్లేష్,బంగారు రమేష్,కటుకూరి రాజిరెడ్డి,తాండ్ర గోవర్ధన్,గిట్ల రవీందర్‌రెడ్డి,కన్నూరి విష్ణు,చిలివేరి రాజయ్య,ఎండి రహీమ్,గిట్ల అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల మదిలో చిరస్మరణీయుడు గీట్ల ముకుందరెడ్డి



ఎలిగేడు,ఏప్రిల్ 19 మనం న్యూస్ : అభివృద్ధి ధ్యేయంగా నిస్వార్థ సేవకునిగా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందరెడ్డి పెద్దపల్లి ప్రజల చిరస్మరణీ యుడని ఆయన అభిమానులు తాటిపెల్లి సతీష్‌బాబు,గుడుగుల మహేందర్,కొత్తిరెడ్డి శాంతరెడ్డి,కాసర్ల రాజిరెడ్డి,జెట్టి సంపత్ అన్నారు. బుధవారం గీట్ల ముకుంద రెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా ఎలిగేడు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు కరెంటు,మినీ కలెక్టరేట్,అన్ని రంగాలలో అభివృద్ధి పరచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవకే అంకితమైన గీట్ల ముకుందరెడ్డి లేని లోటు స్పష్టంగా కనబడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిస్సిక్రిస్టినా,కేశవరెడ్డి,ఆసుపత్రి సిబ్బంది రాజేశ్వరిదేవి, ఆఫ్తాబ్, వీణరాణి,సుబిహా ఆయన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

## కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్

ముత్తారం,ఏప్రిల్ 19 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను రైతులు పొందాలని పుట్ట మధుకర్ అన్నారు. ముత్తారం మండలంలోని ముత్తారం అడవిశ్రీరాంపూర్ ఓడేడు,కేశనపల్లి గ్రామాలలో ఐకెపి పిఎసిఎస్ కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కమాన్‌పూర్ ముత్తారం మండలాల ఏఎంసీ చైర్మన్ దాసరి రాజలింగు,ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య తో కలిసి బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పుట్ట మధుకర్ మాట్లాడుతూ మండల రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం క్వింటాల్‌కు ఏగ్రేడ్ 2060,బి గ్రేడ్ 2040 అందిస్తున్న మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు విక్రయించిన వరి ధాన్యాన్ని వారం రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తామని పేర్కొన్నారు. దళారుల నమ్మి మోసపోవద్దన్నారు. రైతు శ్రేయస్సు కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారన్నారు. అనంతరం అడవిశ్రీరాంపూర్,కేశనపల్లి గ్రామాలలో చనిపోయిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి,రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్,ఐకెపి ఏపిఎం పద్మ,సర్పంచులు తుంగాని సమ్మయ్య,సిరికొండ



బక్కారావు,వేలుపూరి సంపత్‌రావు,గాదం స్రవంతి శ్రీనివాస్,ఎంపీటీసీలు రామగళ్ళ పోచమ్మ,మధుకర్,బియ్యాని శ్యామల సదానందం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇల్లందుల అశోక్,పప్పు చంద్రమౌళి,ఓడ్నాల రాజు,భేద సంపత్,కురాకుల ఓదెలు,బొల్లంపల్లి రమేష్,కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్లు అలగం నిర్మల,పాపయ్య,గోపాల్‌రావు,అల్లాడి యాద గిరిరావు,నాయకులు వెల్మరెడ్డి,సంజీవరెడ్డి,చల్ల సమ్మయ్య, అలువోజు రవీందర్,తదితరులు పాల్గొన్నారు.



## నేటి యువత సమాజానికి మార్గదర్శకులుగా నిలువాలే

**-గ్రామీణ క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది**

**- గ్రామాల అభివృద్ధికి యువత చేయూతనందించాలి**

**- జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్**

మంథని,ఏప్రిల్ 19 మనం న్యూస్ : మంథని మండలంలోని ధర్మారం,గద్దలపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ సభ్యురాలు తోంబూరావు సుజాత- తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ బుధవారం బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి యువత మంచి మార్గాలను ఎంచుకుని సమాజానికి మార్గదర్శకులుగా నిలువాలని అన్నారు. వేసవికాలంలో యువత సెల్‌ఫోన్‌లకే పరిమితం కావద్దని,ఇలాంటి గ్రామీణ క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక గ్రామపంచాయతీగా ఉండి రెండు గ్రామపంచాయతీలుగా విడిపోయినా ఉమ్మడి గ్రామపంచాయతీ సమిష్టిగా గ్రామీణ స్థాయిలో క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. గ్రామాల అభివృద్ధి విషయంలో యువత చేయూత నందిచి ఆదర్శంగా నిలువాలని గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించుకోవాలన్నారు. స్థానిక నాయకులు ,ప్రజాప్రతినిధులు గ్రామస్థాయిలో ఇలాంటి టోర్నమెంట్ లు నిర్వహించి మంచి వాతావరణంలో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. జడ్పీటీసీ తగరం సుమలత- శంకర్‌లాల్,ఎంపీపీ కొండ శంకర్,సింగిల్ విండో చైర్మన్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,రైతుబంధు అధ్యక్షులు ఆకుల కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## రెండు సంవత్సరాల నుండి ఆస్పత్రికి నిధులు లేవు

### శానిటేషన్ సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు లేవు

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



మంథని,ఏప్రిల్ 19 మనం న్యూస్ : మంథని ప్రభుత్వ వైద్యాశాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి బిఆర్ఎస్ నాయకులు మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి గత రెండు సంవత్సరాల కాలంలో ఆస్పత్రికి ఎలాంటి నిధులు రాలేదని ఆసుపత్రి సూపరిడెంట్,మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు వినతి ప్రతం అందజేశారన్నారు. 2009 నుండి 50 పడకల ఆసుపత్రి ఉన్నదని ఇప్పుడు 25 పడకలను ఎందుకకు అయిందో టిఆర్ఎస్ నాయకులు చెప్పాలన్నారు.డిఎంఎఫ్‌టి నిధుల నుండి 2 కోట్ల 76 లక్షలు రూ.నూతన బిల్డింగ్ కోసం నిధులు మంజూరు అయి వాపస్ వెళ్ళిపోయాయన్నారు. శానిటేషన్ సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు లేవని పెద్దపల్లి,గోదావరిఖని ఆసుపత్రులలో రూ.11వేల 5 వందలు చెల్లిస్తే మంథనిలో 5 వేల రూపాయలు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. మీకు దిక్కుంటే చేయండి లేకుంటే తీసేస్తాం అని సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. త్రివేణి గళం అనే పత్రికను ఏర్పాటు చేసుకొని ఇష్టం వచ్చిన రీతిలో శ్రీధర్‌బాబు పైన దళితులను కించపరిచేలా వార్తలు రాయడమేనా బహుజన వాదం అని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ద్వారా నాయకుడిగా ఎదిగి వారి పైన విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రం లో కేసీఆర్,మంథనిలో పుట్ట మధు కుటుంబాలు ప్రజలను అనేక విధాలుగా దోచుకుంటూ ఇబ్బందులకు,భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా శ్రీధర్‌బాబు సహాయ సహకారాలు అందిస్తున్నారని అలాంటి మా నాయకుడిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో జేఎన్టీయూ కళాశాలను తీసుకువచ్చిన ఘనత శ్రీధర్‌బాబు దే అని అలాంటి మరొక కాలేజీని భూపాల్‌పల్లి జిల్లా కాటారంలో తీసుకోవచ్చి చూపెట్టాలే తప్ప అనవసరపు విమర్శలు చేసుడు సరికాదన్నారు. అభివృద్ధి పరంగా విమర్శించాలే తప్ప వ్యక్తిగతంగా విమర్శిస్తే తస్మాత్ జాగ్రత్త అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు,మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమాదేవి,మంథని మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,సెగ్గెం రాజేష్,నాయకులు మరుపాక నీహారిక,కుడుదుల వెంకన్న,జంజర్ల శేఖర్,రాం రాజశేఖర్,దొగ గౌర్ల శ్రీనివాస్‌యాదవ్ ,పెంటారి రాజు,ముస్కుల సురేందర్‌రెడ్డి,ఎరుకల ప్రవీణ్,ఆర్ల నాగరాజు,పాల్గొన్నారు.

# రైతులను గొప్పగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### - సమన్వయంతో వరి ధాన్యం కొనగోళ్లు చేపట్టాలి

### - పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్



మంథని,ఏప్రిల్ 19 మనం న్యూస్ : మంథని పరిధిలోని ఎక్లాస్‌పూర్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్,సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కు కొత్త శ్రీనివాస్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడుతూ రైతులకు అనేక రకాలుగా పంటకు పెట్టుబడడి సాయం ఇచ్చి రైతులను గొప్పగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ప్రజాపరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతి గింజ పోకుండా కొనుగోలు చేసి రైతులకు అండగా ఉంటుందని సెంటర్ ఇన్చార్జిలు,రైతులు ఎలాంటి ఘర్షణలు జరగకుండా చూసుకోవాలన్నారు. రైతులు కూడా వడ్లను శుభ్రపర్చి తీసుకురావాలని హమీలీలు రైతులు తీసుకువచ్చిన పంటను కాంటాలు పెట్టి అండగా ఉండాలని సూచించారు. వడగండ్ల వానలు వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులను కాపాడుకునే కార్యక్రమంలో కల్లాల ఇంఛార్జీలు శ్రద్ధ చూపించాలని,అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఒకరికొకరు సమన్వయంతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. రైస్ మిల్లర్లతో ఏదేని ఇబ్బంది వస్తే వారికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి చూసుకుంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే అనంతరం మంథని మండలంలోని ఖానాపూర్, కాకర్లపల్లి,గోపాల్‌పూర్,సూరయ్యపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో పాటు పలువురు బిఆర్ఎస్ మండల నాయకులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి వరి ధాన్యం పండించిన రైతులను అగ్రభాగాన నిలపడమే తమ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సహకారంతో రైతులకకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్,ఏఎంసి చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఆకుల కిరణ్,జెడ్పీటీసీ తగరం సుమలత-శంకర్‌లాల్, సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్‌రెడ్డి,డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్ది రాజు, ప్రభాకర్,రావికంటి సతీష్‌కుమార్,సిరిమూర్తి ఓదెలు,లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్‌కుమార్,సర్పంచులు కెక్కర్ల సునీత,చెన్నవేన సదానందం,పుట్ట వెంకటమ్మ- రామయ్య,భీముని పుష్ప- వెంకటస్వామి ,కన్నెబోయిన పద్మ-కొమురయ్య,ఎంపీటీసీ తొంబురపు సుజాత- తిరుపతి, ఏఎంసి డైరెక్టర్లు గొబ్బూరి వంశీ,ఉడుత లింగయ్య, జంజర్ల లింగయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్,సిఈవో మామిడాల అశోక్,ఆర్ఐ త్రివేణిలు పాల్గొన్నారు.

## సీఎల్పీ నేత బట్టి విక్రమార్కను ఘనంగా స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 19 మనం న్యూస్ : హాత్ సే హాత్ పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా బుధవారం రోజున పెద్దపల్లి నియోజకవర్గంలోని కాళహస్యంపులి మండలం వెన్నంపల్లి గ్రామం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎల్పీ నేత బట్టి విక్రమార్క కు ఘన స్వాగతం పలికారు. దీనిలో భాగంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో ఇటీవల చేరిన కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన పులి ఇంద్రకరణ్‌రెడ్డి సతీమణి మౌనిక రెడ్డి సీఎల్పీ నేత బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరిని పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. వెన్నంపల్లి, మంగపేట, కునారం, గంగారం, పెగడపల్లి, కాల్వశ్రీరాంపూర్,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు బట్టి విక్రమార్కను శాలువాలతో సత్కరించిన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి మునీర్,సుల్తానాబాద్ జెడ్పీటిసి,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పులి ఇంద్రకరణ్‌రెడ్డి, మౌనిక రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాలు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సర్వ మతాల పండుగలను సంతోషంగా జరుపుకోవాలి

### కరీంనగర్ మేయర్ సునీల్‌రావు



కరీంనగర్, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో సర్వ మాతాల పండగలను సంతోషంగా జరుపుకుంటున్నట్లు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కరీంనగర్ నగరంలో నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. బుధవారం స్థానిక కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణ గౌడ్, ఎంఐఎం కార్పోరేటర్లు, ముస్లిం మైనార్టీ పెద్దలతో కలిసి 18 వ డివిజన్ రేకుర్తి ప్రాంతంలోని ప్రార్థన స్థలాన్ని ఆయన సందర్శించారు. రంజాన్ పండగ కోసం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి కాలం సందర్బంగా ప్రార్థన మందిరం వద్ద ఏర్పాటు చేస్తున్న చలువ పందిళ్ళు, పెయింటింగ్, కార్పెట్స్ తదితర పనులను పరిశీలిస్తూ అధికారులకు సలహాలు సూచనలు చేశారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండ ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అన్ని ప్రార్థన స్థలాలు కబ్రస్థాన్ వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని అధికారులను కోరారు. అనంతరం సునీల్ రావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా నగరపాలక సంస్థ ఆద్వర్యంలో గత సంవత్సరం లాగే అన్ని ప్రార్థన స్థలాల వద్ద ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మంత్రి గంగుల కమలాకర్ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ నుండి 30 లక్షల రూపాయల నిధులు కేటాయించి ఎక్కడ ఎలాంటి లోటు పాట్లు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం లో అన్ని మతాలను గౌరవిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలంతా పండగలను సంతోషంగా జరుపుకునేలా సుపరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అంతా కలిసి మెలిసి ఒకరి పండగల్లో ఒకరు పాల్గొని పరస్పర ప్రేమాభిమానాలు పంచుకోవాలని అన్ని మతాల పండగలను గౌరవిస్తూ కావల్సిన కానకలు అందజేస్తున్నారని తెలిపారు. నగరపాలక సంస్థ ద్వారా ప్రార్థన స్థలాల వద్ద చక్కటి ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. రేకుర్తి, చింతగుంట, మానేరు డ్యాం కట్ట, నగరపాలక సంస్థ సమీపంలోని ఈద్గాల వద్ద వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక చలువ పందిళ్ళు, కార్పెట్ లు, ఈద్గాలకు పేయింటింగ్, సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం తో పాటు మంచి నీటి వసతి, మెడిల్ క్యాంప్ లాంటి సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అంతేకాకుండా ఈద్గలతో పాటు కబ్రస్థాన్ వద్ద ప్రత్యేక పారిశుధ్య పనులు కూడ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, కార్పోరేటర్లు షరీఫొద్దిన్, అఖిల్ ఫిరోజ్, అథీనా, బర్కత్ అలీ, ఫ్లో లీడర్ ఫెరోజ్, మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు షౌకత్ అలీ, ముస్లిం పెద్దలు ఖాలీద్, వాజీద్, బాబ్ జానీ, వాజీద్, ఇర్ఫన్, ఇఫ్తాకర్, నగరపాలక సంస్థ డీఈ మసూద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక

### ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

శంకరపట్నం, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః రంజాన్ పవిత్ర మాసంలో ముస్లీంలకు అందించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందించిన రంజాన్ తోఫాను పంపిణీ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మతాల ప్రజల పండుగలకు కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా తెలంగాణను నిలుపుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. అనంతరం మెటుపల్లి సహకార సంఘం పరిధిలోని లింగాపూర్ , గద్దపాక గ్రామం లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బాలకిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మెటుపల్లి, కాచాపూర్, కన్నాపూర్, ముత్తారం గ్రామాల్లోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ సాగి మల హలరావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పల్లె సంజీవరెడ్డి, గద్దపాక ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గుర్రాల తిరుపతిరెడ్డి, మెట్టుపల్లి సహకార సంఘం చైర్మన్ ప్రొద్దుటూరు సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ పులికోట రమేష్, ఎంపీడీవో బషీరుద్దీన్ , నయా తాసిల్దార్ శ్రీకాంత్ ,బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మహమ్మద్ అలీముద్దీన్. సీనియర్ నాయకులు బుద్ధార్తి సంపత్. ఉమ్మెత్తల సతీష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసి సభ్యులు ,ముస్లిం సోదరులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్, పాలకవర్గానికి ఘన సన్మానం



తిమ్మాపూర్, ఏప్రిల్ 19(మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రానికి ఇటీవల గ్రామ పంచాయతీల సుపరిపాలన రాష్ట్రస్థాయి అవార్డు వచ్చిన నేపథ్యంలో బుధవారం ఆలిండియా అంబేద్కర్ సంఘం తిమ్మాపూర్ మండల గౌరవ అధ్యక్షులు బొర్ర రవీందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నగునూరు వంశీ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ సర్పంచ్ దుండ్ర నీలమ్మ-రాజయ్య దంపతులతో పాటు పాలకవర్గాన్ని, సిబ్బందిని ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు దుండ్ర రాజయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతురాజుల దేవేందర్, మండల యూత్ అధ్యక్షులు మాదన రాజేందర్, రైతు సమన్వయ సమితి ఎడ్ల బుచ్చిరెడ్డి, నగునూరి బాబు, నగునూరి రాజు, మాతంగి రాజు, మాతంగి అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అంబేద్కర్ సంఘం సభ్యు లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌ను కలిసిన జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి



రామగిరి,ఏప్రిల్ 19 మనం న్యూస్ : పెద్దపల్లి కలెక్టర్ సము దాయం లోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో కార్మిక శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా చిలువేరు స్వామి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రిజిస్టర్ అయిన భవన నిర్మాణ కార్మికులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి కార్మికులకు రక్తపోటుపరీక్ష,చెవి పరీక్ష,కంటి పరీక్ష,ఊపిరితిత్తుల పరీక్ష,రక్త మూత్ర పరీక్షలు 50 రకాల టెస్టులు నిర్వహిస్తామని ఈ వారంలో జిల్లాలోని పెద్దపల్లి, మంథని,రామగుండం,నియోజవర్గాలలో క్యాంపులు నిర్వహిస్తామని తద్వారా మండల కేంద్రాలలో నిర్వహిస్తామని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కోటేశ్వర్లు,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీకాంత్ చెప్పారని స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే షరీఫ్,రాజు, లక్ష్మీనారాయణ,సుధాకర్,యేసుదాసు,మధుకర్, కార్మిక నాయకులు పాల్గొన్నారు.